‘‘శ్రావణీ... పొద్దున సరోజినత్త నీకు మంచి మనువు తీసుకు వచ్చిందే’’ ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చివరి పరీక్షరాసి, ఇంటికి వచ్చి, అన్నంతిని, హాయిగా, విశ్రాంతిగా మంచం ఎక్కి పగటి నిద్రకు ఉపక్రమించబోతున్న కూతురితో అమ్మ రాజేశ్వరి అంది.

‘‘ఏందే నువ్వు అనేదీ?’’

‘‘నీకు సమ్మంధం వచ్చిందే. పెళ్లి చేసుకో’’

‘‘ఇప్పుడు నాకు ఎందుకే పెళ్ళి?’’

‘‘మంచి సమ్మంధమే. అంత మంచి సమ్మంధం మనకి దొరకదు’’

‘‘మంచి అంటే?’’

‘‘అబ్బాయికి పది ఎకరాలు పొలం, ఆరేడు లక్షల డబ్బూ వుందంట!’’

‘‘అయితే ? ’’

‘‘అయితే ఏందే? కట్టెయిరగదీసి పొయ్యిలో బెట్టినట్టు మాట్టాడతావు! ఇయ్యాల మన కులంలో కట్టడి ఎంత వుందో నీకు తెలియదా? ఉంటానికి నీడా, బెత్తెడు నేలా లేక పోయినా మగపుటక పుడితేచాలు, లక్షల్లక్షలు అడుగుతున్నారు. వీళ్ళకి పిల్ల బుద్ధిమంతురాలైతే చాలంట, ఎంత ఇచ్చినా చేసుకుంటామంటన్నారు?



# శ్రావణి

మొలకలపల్లి కోటేశ్వరరావు

‘‘పెళ్ళి చేసుకోవాలనే ఆలోచన నాకు ఇప్పుడు లేదమ్మా! చదువుకుంటాను’’

‘‘నువ్వు చదువు కుంటానన్నా మాకు చదివిచ్చే శక్తి ఎక్కడిదే? ఇంతదాకా చదివిచ్చేసరికే మా అలు అణిగిపోయినయ్యి! ఇంక నిన్ను చదివిచ్చడం మా వల్లేమయిద్దీ? మనకి ఉన్నది అర ఎకరంచిండ! అందులో అక్కాయికి కూడా సగభాగం. సరే నిన్ను ఎట్టోకట్ట చదివిచ్చినా అంతకంటే పెద్ద చదువు చదువుకున్నోడ్ని తీసకరావాల. అది మనకి అయ్యే పనేనా? నువ్వు ఇప్పుడు పెళ్ళి చేసుకోవటమే మంచిది శ్రావణీ!’’

‘‘కాదులేమ్మా. ఇప్పుడు చేసుకోవాలని లేదు. తరవాత ఎప్పుడో చేసుకుంటాలే!’’

‘‘నువ్వు ఎప్పుడో చేసుకుంటానంటే అప్పుడు నిన్ను చేసుకునేవాడు దొరకొద్దూ? ఇదేమైనా మన చేతిలో ఎవారమా? పెద రామయ్య గారి అనితకి ఐదారేళ్ళ నించీ సమ్మందాలు ఎతుకులాడతన్నారు. కుదిర్నియ్యా? కొట్లోకి పోయి పావలో, బేడో ఇచ్చి కొనక్కొచ్చుకోవడానికి ఇదేమైనా అంగట్లో దొరికే సరుకా? పైగా మీ అయ్య ఎంత పనోడో నీకు తెలియని ఎవారం కాదు. పద పద మంటే తాలు తాలు అనే రకం! నీకు అసలు పెళ్ళి చేయడం మీ అయ్య వల్లయిద్దని నాకైతే నమ్మకం లేదు. ఈ సమ్మందం పోనియ్యకుండా నువ్వు చేసుకోవడమే నయం’’

ఇంతలో బయట నించి శ్రావణి నాన్న వెంగయ్య వచ్చాడు.

‘‘ఏమ్మాయి శ్రావణీ... ఇయ్యాల్టి పరీక్ష ఎట్ట రాసా? పాసవుతావా?’’

''మంచి మార్కులు రాక పోయినా పాస్ గేరంట్‌గా అవుతా నాన్నా!''

''ఏం చదువులో, ఏం పాసో! ఎప్పుడైనా పెళ్ళి చేసుకొని ఆడవపిల్ల అత్తారింటికి పోక తప్పదు. పొద్దున సరోజినత్త వచ్చింది. అమ్మ నీకు చెప్పి వుండిద్దిగా, మంచి సమ్మందం! అదృష్టం అనేది ఒక్కసారి ఇంటి తలుపు తట్టి వచ్చిద్ది. తలుపు తీస్తే లోపలికి వచ్చిద్ది, లేకపోతే అట్నించి అటే పోయిద్ది. తరవాత రమ్మన్నారాదు. నా మాట విని పెళ్లి చేసు కోమ్మా!''

''ఇప్పుడు కాదు నాన్నా! రెండు మూడు ఏళ్ళు ఆగి చేసుకుంటాను. ఇంత చిన్న వయసులో ఎందు కు?''

''చిన్న వయసు ఏందే? పాలు తాగే బొప్పిని అనుకుంటున్నావేమో! పదిహేడేళ్ళ వయసు చిన్న వయసా? నాకు పదకొండేళ్ళకే పెళ్ళయ్యింది. నా పద్నాలుగో ఏట నువ్వు పుట్టావు!''

''కాబట్టే, ఇప్పుడు నన్ను అమ్మా, నిన్ను కూతురూ అనుకుంటారు తెలియని వాళ్ళు!'' అంది శ్రావణి.

మరుసటి రోజు ఉదయమే వాళ్ళ మేనత్త సరో జిని వచ్చింది.

''కక్కువచ్చినా కల్యాణం వచ్చినా ఆగదు శ్రావణీ! బంగారమసుమంటి జాతకమే నీది. ఇంక నాలుగు జలమలు ఎత్తినా మీ నాన్న ఇసుంటి మనువు తీసకరాలేడు. ఇంక నువ్వు మరో మాట మాట్లాడ కుండా పెళ్ళి పీటల మీద కూర్చోవడమే!'' రావడంతోనే అంది ఆమె.

శ్రావణి అమ్మా నాన్న, మేనత్త, పెదనాన్న అందరూ చుట్టూ చేరారు. శ్రావణికి ఆలోచించు కునే అవకాశం, మాట్లాడే అవకాశం, తల తిప్పే అవకాశం లేవు. మూడు వైపులా చుట్టు ముట్టారు. మంచి... మంచి... మంచి... చెవులు చిల్లులు పడేలా హోరెత్తించారు.

''నీకు తెలియదే శ్రావణీ. పిల్లవాడి అమ్మా నాన్నా పనిరాకాసులే! వాళ్ళకి పని తప్ప మరో ధ్యాస వుండదు. అంత పొలమూ, అంత డబ్బూ వుండా, కూలికి కూడా పోతుంటారే! ఎప్పుడూ పని రంధే! తిండి కూడా తింటారో, తినరో తెలి యదు. ముడి మీద ముడి వేసి డబ్బు కూడ బెడతా రే!'' అంది సరోజిని ఉత్సాహంగా, ఆనందంగా.

శ్రావణికి పదిహేడేళ్ళు. చక్కటి రూపం. మంచి ఎత్తూ, మంచి రంగూ, మంచి ఆకారం! ఇంటర్మీడి యట్ మొదటి ఏడాది రెండు సబ్జెక్టుల్లో ఫెయిలై తరువాత పూర్తి చేసుకుంది. చదువులో అంత తెలి విగా, చురుకుగా వుండదు. సాదా సీదా విద్యార్థిని.

శ్రావణి నాన్న వెంగయ్య, అమ్మ రాజేశ్వరి. వాళ్ళకి చెప్పుకోదగిన ఆస్తులు ఏం లేవు. కూలి పను లకి పోతుంటారు. అర ఎకరం పొలం వుంటే, అది ఒక ఏడు పండితే రెండేళ్ళు ఎండుతుంది.

వాళ్ళకి ఇద్దరు కూతుళ్ళు. పెద్దమ్మాయికి వూళ్ళోనే పెళ్ళి చేసారు. చిన్నమ్మాయి శ్రావణి.

పేదవాళ్ళు అయినా శ్రావణిని చిన్నతనం నించీ గారాబంగా పెంచారు. పెద్ద కూతుర్ని కూలికి తీసుకుపోయినా, శ్రావణిని ఏనాడూ వెంట పెట్టుకుని పనికి తీసుకుపోలేదు. చదువుకుంటే చాలనుకున్నారు.

శ్రావణి కూడా దుబారా లేకుండా, బడాయి లకి పోకుండా ఉన్నంతలోనే శ్రద్ధగా, బాధ్యతగా, పద్ధతిగా వుంటుంది.

శ్రావణి తల్లిదండ్రులు ఇద్దరూ ఈ కాలపు మనుషులు కాదు. ఆధునిక పోకడలు లేవు. అమా యక స్వభావం.

ఇప్పుడిప్పుడే పెళ్ళి చేసుకోకూడదు అనే స్థిర నిర్ణయం శ్రావణికి లేదు. ఎప్పుడో కప్పుడు పెళ్ళి చేసుకోవాల్సిందే.

ఇప్పుడు చేసుకోవాలా, వద్దా అని నిర్ణయించు కోలేక సందిగ్ధ పడుతున్న సమయంలో శ్రావణికి తెలియకుండానే, ఆమె ఇష్టా ఇష్టాలతో నిమిత్తం లేకుండానే అమ్మానాన్నల అంగీకారంతో మగ పెళ్ళివాళ్ళు పెళ్ళి చూపులకి వచ్చారు.

పిల్లవాడి పేరు రామారావు. కాకి నలుపు. పొట్టి. అక్షరజ్ఞానం లేదు.

వాళ్ళకి శ్రావణి అన్ని విధాలా నచ్చింది.

''మీరు ఎంత ఇచ్చినా మాకు సంతోషమేనండీ. అయితే ఇంత ఇస్తామని చెప్పి ఆ ప్రకారం ఇవ్వండి''. మేం మాత్రం ఇంత కావాలని అడగం'' అన్నారు వాళ్ళు.

35 వేలు డబ్బు ఇవ్వడానికి వీళ్ళు అంగీక రించారు.

చుట్టుపక్కల అమ్మలక్కలు కాకి ముక్కుకు దొండ పండు అన్నారు. పండిన దొండ పండుకైనా ఎక్కడైనా మచ్చ వుంటుందేమో కానీ శ్రావణికి వంక పెట్టడానికి ఏం అవకాశం లేదన్నారు.

''మీ అందరూ చేసుకో, చేసుకో అని పోరు పెడ తంటే చేసుకోవటమే అత్తా! పిల్లవాడు కూడా నాకు పెద్దగా నచ్చలా! నా భుజాల వరకూ వస్తాడేమో! పైగా నలుపు!'' అసంతృప్తిగా అంది శ్రావణి.

''పిచ్చిదానా... రంగు ఏమైనా కోసక తింటామా?, కొరుక్కు తింటామా? పిల్లవాడు గుణ వంతుడు. మీసాలూ గెడ్డాలూ కూడా ఇంక సరిగా రాలా! ఈడూ, జోడూ బాగుంటుంది. వాడికి పజ్జ నిమిదేళ్ళు వుంటాయేమో! నీకు పదిహేడు. అన్ని విధాలా నీకు తగినవాడు. నువ్వే సుకపడతావు రేపు. నిజానికి మనకి దొరకాల్సిన సమ్మందం కాదు ఇది'' అంది మేనత్త సరోజిని.

నిశ్చయ తాంబూలాలు అయ్యాయి.

పురోహితుడు నిర్ణయించిన ముహూర్తంలో శ్రావణీ, రామారావు ఒక ఇంటి వారయ్యారు. పది హేడేళ్ళ శ్రావణి గృహిణి అయింది.

కన్న తల్లిదండ్రుల్ని, పుట్టినింటినీ విడిచి యాభై మైళ్ళ దూరంలో వున్న మెట్టినింటికి కాపురం చేయ డానికి శ్రావణి తరలివెళ్ళింది.

***

కొత్తకాపురం, కొత్తపరిసరాలు. కొత్త వాతావ రణం, కొత్త మనుషులు, కొత్త జీవితం, చదువు, ఆట పాటలు, స్నేహితులు, కబుర్లు, సరదాలు, షికార్లు, సినిమాలు, తల్లిదండ్రుల దగ్గర చొరవ, స్వేచ్ఛ. ఇలా ఒక జీవన విధానానికి అలవాటుప డిన శ్రావణికి అందుకు పూర్తి విరుద్ధమైన పరిస్థి తులు.

కొత్త జీవన విధానానికీ, పని పాటలకీ అల వాటు పడటానికి కొంత ఇబ్బందిగా, కష్టంగా అని పిస్తోంది శ్రావణికి.

''నేను కాపరానికి వచ్చినప్పుడు మాకు నాలుగు ఎకరాల పొలం వుంది. మా మామ మాకు కొంత అప్పు కూడా పంచి పెట్టాడు. నేను కాపరా నికి వచ్చి ఇరవై నాలుగేళ్ళు అయింది. ఆ నాలుగు ఎకరాల్ని పది ఎకరాలు చేసాం. ఎంతో కొంత డబ్బు కూడా కూడ బెట్టాం. ఇయ్యాల దేనికీ లోటు లేదు''




## హీరో కృష్ణ చాకచక్యం

పద్మాలయావారి దేవుడు చేసిన మనుషులు షూటింగ్ మొత్తం కర్నాటకలోనే జరిగింది. క్లైమాక్స్ ఒక్కటీ బందరులో తీశారు. మద్రా సునుంచి హేమాహేమీలనదగ్గ అనేకమంది తారలు ఆరోజుల్లో బెంగుళూరు వెళ్లి ఈ సినిమా షూటింగులో పాల్గొన్నారు. మద్రా సులో అప్పట్లో విపరీతమైన కరెంటుకోత వుండేది. స్టూడియోలకు వారానికి ఇంత అని కరెంటు కోటా వుండేది. వారంలోపే కోటా అయిపోతే ఆ వారానికి అంతే. మరుసటి వారం దాకా కరెంటు బంద్. దేవుడు చేసిన మనుషులు భారీ తారాతోరణం కావడంతో వాళ్ల కాల్‌షీట్లు చాలా అపురూపంగా భావించాల్సి వచ్చింది. ఒక్క గంట వృథ మైనా కాంబినేషన్ షాట్లకు చాలా ఇబ్బంది. అందుకని షూటింగ్ షెడ్యూళ్లన్నీ బెంగు ళూరు చాముండేశ్వరీ స్టూడియోలో ప్లాన్ చేశారు. *1973* మార్చి *17*వ తేదీన షూటింగ్ ఆరంభమైంది. ముహూర్తం షాట్‌లో నంద మూరి, ఎస్.వి.రంగారావు పాల్గొన్నారు. నందమూరి త్రివిక్రమరావు కెమెరా స్విచాన్ చేయగా త్రిమూర్తి బాబ్జీ క్లాప్ ఇచ్చారు.

అత్త రాజేశ్వరి రోజుకి నాలుగు సార్లు ఈ పురాణం చెపుతుంది.

"దేనికీ కాదు, అన్నిటికీ లోటే అనే విషయం ఆమె ఆ విషయం చెప్పిన ప్రతిసారీ శ్రావణికి మన సులో అనిపిస్తుంది.

"లోటు లేదు కాదు, దేనికి లోటు లేకుండా వుంది? '' అని ప్రశ్నించాలనిపిస్తుంది.

ఇరుకు ఇల్లు. ఒక్క గది. ఒకరు ఇంట్లోకి వెళ్తే ఇద్దరు బైటకి రావాలి. ఇల్లయితే సరే, వాళ్ళ మెదళ్ళు, ఆలోచనలు, భావాలూ అన్నీ కూడా ఇరు కిరుకు అనే విషయం శ్రావణికి బాగా తెలిసి వచ్చింది.

భర్త రామారావుకి ఊళ్ళోనూ, చుట్టు ప్రక్కల గ్రామాల్లోనూ తెల్సినవాళ్ళు ఎవరూ కూడా బిడ్డతో పెళ్ళి చేయడానికి సిద్ధపడకపోతేనే ఈ మనువు తనదాకా వచ్చి తన మెడకి చుట్టుకుందని శ్రావవణి బాగానే గ్రహించింది.

రామారావుకి నిండా ఇరవై ఏళ్ళు నిండక పోయినా లేని అలవాటు లేదు.

చెడ్డ అలవాట్లువున్నా కొందరు మంచిగా అయినా ఆలోచిస్తారు. మంచిగా వ్యవహరిస్తారు.

మంచితనంతో మెలుగుతారు. ఇతనికి మంచి ఆలోచనలు కూడా లేవు. మంచి స్వభావం కూడా కాదు. నిలువెల్లా మూర్ఖత్వంతో మూర్తీభవించిన వాడు.

లేత తమలపాకు లాంటి మృదుత్వం శ్రావణిది అయితే తాటిమట్టలాంటి కరకు దనం రామారా వుది.

ఇక అత్తమామలు వింత మనుషులు. మహా పిసినారి స్వభావులు. వాళ్ళకి డబ్బు కూడ బెట్టడం, దాచి పెట్టడం, సంపాయించడం తప్ప మరో విషయం ఏదీ పట్టదు.

పుట్టింటి దగ్గర ఆస్తి ఏమీ లేకపోయినా శ్రావణి చిన్న తనం నించీ మంచి తిండి తినే వాళ్ళు. తిండి దగ్గర వెనుకాడే వాళ్ళు కాదు.

మెట్టినింటి దగ్గర ఎంత ఆస్తి పాస్తులు వున్నా వీళ్ళకి తిండి అంటే ఏమిటో తెలియదు. మంచి తిండీ, మంచి బట్టకి వీళ్ళు చాలా దూరం.

మంచి జాతి గేదెలు రెండు వున్నాయి. బాగా పాలు ఇచ్చేవి. ఆ పాలు మొత్తం తీసుకు పోయి కేంద్రానికి పోయాల్సిందే! పాలూ పెరుగూ సంగతి తరువాత, మజ్జిగ నీళ్ళు సైతం వీళ్ళు ఎప్పుడూ తాగిన మనుషులు కాదు.

ఒక రోజు సాయంత్రం పుట్టింటి దగ్గర అల వాటు చొప్పున శ్రావణి పాలు కాగబెట్టుకుని అన్నంలో పోసుకుంది. ఆ దృశ్యాన్ని చూసిన అత్తకి మూర్ఛ వచ్చినంత పనైంది. మొదటిసారీ, పైగా కొత్త కోడలూ కావడంతో ఆమె ఏం మాట్లాడలేక పోయింది.

అత్త విషయం పూర్తిగా తెలియని శ్రావణి రెండో రోజూ అలానే పాలు పోసుకుంది.

''అదేందమ్మాయి శ్రావణీ... నిన్న రేత్రి అన్నంలో పాలు పోసుకున్నావు. మళ్ళీ ఇయ్యాల కూడానా? ఎప్పుడో నెలకో, రెణ్ణెల్లకో ఒక మాలి పాలు పోసుకుని తిన్నా సరిపోయిద్ది కానీ, రోజునా? ఆ పాలు తీసకపోయి కేంద్రానికి పోసు కుంటే నాలుగు రూపాయలు రావూ?'' అంది అత్త.

శ్రావణికి ఆ అన్నం తిన బుద్ధి కాలేదు. కడు పులో కెలికినట్లనిపించింది. తినే ఆ కంచాన్ని తీసుకు పోయి కుడితి తొట్టిలో కుమ్మరించింది.

వాళ్ళ అమ్మ అయితే శ్రావణిని బతిమాలి పాలూ పెరుగుతో అన్నం తినిపించేది. వాళ్ళకి బర్రె పాడి మాత్రం ఎప్పుడూ వుండేది.

శ్రావణి అమ్మా నాన్న కూలి పనులకి వెళ్ళే వాళ్ళే, ఆస్తిపాస్తులు లేని వాళ్ళయినా డబ్బు దగ్గర మొండితనం అంటే ఏమిటో తెలియదు. అందుకే వాళ్ళకి రూపాయి మిగులు ఎప్పుడూ వుండేది కాదు.

అత్తగారి ఇంట్లో కూరలు సైతం సరిగా చేసు కోరు.

సమాజంలో సహజంగానే రకరకాల స్వభా వాలు కలిగిన వాళ్ళు వుంటారు. ఆహారపు అల వాట్లు, కుటుంబ నేపథ్యం, ఆర్థిక స్థితి గతులూ – ఇవి చాలా వరకూ ప్రభావం చూపెడతాయి. ఒక రకం మనుషులు బాగా పని చేస్తారు. బాగా తిండి తింటారు. పుష్టిగా వుంటారు. మరో రకం పనికి పోతురాజులూ తిండికి తిమ్మరాజులూ! ఈ బాపతు పని చేయడానికి ఎంత బద్ధకిస్తారో తిండికి అంత ఉత్సాహం చూపెడతారు. మరోరకం ఉసూరు ముఖాలు! పని చేయడానికి బద్ధకిస్తారు. తినడానికి కూడా జంకుతూ, భయపడుతూ, తింటే అయిపో తుందని సంకోచిస్తూ ఉన్నదాంతోనే సరిపుచ్చు కుంటారు. ఇంకో రకం పనే తప్ప తిండి వుండదు. డబ్బు దాచుకునే రంధే తప్ప, తినే రంధి వుండదు. ఎప్పుడూ వాళ్ళకి డబ్బు ఆశే, డబ్బు ధ్యాసే, తిండి వూసే వుండదు.

శ్రావణి అత్త మామలు చివరికోవలో వాళ్ళు.

భార్యాభర్తల్లో చాలా వరకూ వైరుధ్యాలు వుంటాయి. విరుద్ధ స్వభావాలు కలిగిన వాళ్ళుంటారు. అయితే, వీళ్ళు మాత్రం అన్యోన్య దంపతులే! తినకుండా డబ్బు దాచుకునే విష యంలో ఇద్దరికీ ఏకాభిప్రాయం తప్ప భిన్నాభి ప్రాయం లేదు.

కుండలో కారం, చింతకాయ తొక్కు, గోంగూర, పెట్టుడు పచ్చళ్ళు మినహా ఇతర కూరలు ఎప్పుడో తప్ప చేసుకోరు.

పొలం గట్లు మీదా, వరవల్లోనూ సొర, బీర, కాకర లాంటి కూరగాయలు పండిస్తారు. అవి కేజీ, అరకేజీ అయినా అమ్ముకోవడానికే ఆసక్తి కనపరు స్తారు. రూపాయి వచ్చినా వచ్చినట్లే అను కుంటారు. కడుపునిండా అన్నం తినడానికీ, మంచి బట్ట కట్టుకోవడానికీ వీళ్ళకి మనసొప్పదు. తిన్నా, మంచి బట్ట కట్టుకున్నా డబ్బు ఖర్చు, వృధా అని వాళ్ళ బాధ!

నిద్రలేచి పొలం వెళ్తారు. పొలంలోనే వాళ్ళ జీవనం, జీవితం. పొలంలో పనిలేకపోతే వెదుకు లాడుకుని అయినా కూలికి వెళ్తారు. పనీ, డబ్బూ తప్ప వాళ్ళకి మరో ఆలోచన రాదు.




## హిందీ నుంచి తెలుగుకు... తెలుగు నుంచి మళ్లీ హిందీకి

ఎం.ఎస్. శ్రీరాం అని ఆకాశవాణి మదరాసు కేంద్రంలో మ్యూజిక్ డైరక్ట ర్‌గా పనిచేసేవారు. లలితసంగీతం వినిపించడంలో దిట్ట. హాయిగా ఉద్యోగం చేసుకుంటున్న ఆయన అనవసరంగా సినిమాల్లోకి వచ్చారు. హరనాథ్, జమునలతో పెళ్లిరోజు అనే సినిమా తీశారు. అది పెద్దగా ఆడ లేదు. వూరుకున్నా బాగుండేది. తరువాత మంచిరోజు అని మరో సినిమా ఇదే జంటతో తీశారు. ఆ సినిమా ఆయనకు మంచిరోజు లేకుండా చేసింది. చెప్పొచ్చేదేమిటంటే తెలుగులో పెద్దగా ఆడని ఈ పెళ్లిరోజు చిత్రాన్ని సుప్రసిద్ధ దర్శకుడు ప్రత్యగాత్మ హిందీలో దో లడ్కీ పేరిట తీసి తనూ చేతులు కాల్చుకున్నారు. నిజానికి పెళ్లిరోజు సినిమాకు హిందీలో వచ్చిన దుల్హాదుల్హన్ మూలం. అందులో రాజ్‌కపూర్, సాధన వేశారు. అంటే దుల్హాదుల్హన్ ఆధారంగా పెళ్లిరోజు తీస్తే, దీని ఆధారంగా మళ్లీ అదే హిందీ భాషలో దో లడ్కియా వచ్చిందన్నమాట...



వాళ్ళకి ఎంత డబ్బు వచ్చినా, వచ్చిన డబ్బు వచ్చినట్లే పెట్టెలోనికో, బ్యాంక్‌లోనికో పోతుంది. అది ఇక బయటికి రావడం కష్టం. డబ్బు ఖర్చు పెట్టాలంటే వాళ్ళకి ప్రాణం పోయినంతగా విలవిల లాడిపోతారు.

ఇద్దరు పిల్లలు. ముందు అమ్మాయి, తరువాత రామారావు.

తల్లిదండ్రులు డబ్బు రంధిలో పడి పిల్లల ఆల నాపాలనా, మంచి చెడ్డలూ, చదువు సంధ్యలూ ఎప్పుడూ పట్టించుకోలేదు.

రామారావు అక్క పదో తరగతి చదువుతూ, ఆ చిన్న వయసులోనే ఒక దళిత కుర్రాడ్ని ప్రేమించి, ఇంట్లో నించి నగలు తీసుకుని అతనితో వెళ్ళిపోయింది.

నాలుగు రోజులు కూతురు కోసం, అంతకంటే ముఖ్యం నగల కోసం వెదుకులాడారు. చివరికి విసుగుపుట్టి, నగలు పోయాయని బాధపడుతూనే, కూతురు తనే వస్తుందిలెమ్మని వెదుకులాడటం మానుకున్నారు.

ఏడాది దాటిన తరువాత ఆ అమ్మాయి పసిబిడ్డని ఎత్తుకుని వచ్చింది. వీళ్ళు ఇంట్లోకి రానివ్వ లేదు. ఇప్పుడు వూళ్ళోనే ఆ అమ్మాయి భర్త ఇంట్లో వుంటోంది.

ఇక రామారావుకి అక్షరమ్ముక్క లేదు. అమ్మ నాన్నలు అతని చదువు విషయమే పట్టించుకో లేదు. చదువులేకపోతే పోనీ, సహజ లక్షణాలు, సహజ స్వభావం, సహజ ప్రవర్తన కూడా లేవు.

చిన్నతనం నించీ రామారావుకి డబ్బు కొరతే! తోటి పిల్లలు సరదాగా చిరుతిళ్ళు కొనుక్కోవడం, సినిమాలు చూడటం, వాళ్ళ స్థాయికి తగినట్లు ఖర్చు చేస్తుంటే రామారావు చేతిలో డబ్బు లేక నోరు తెరిచి చూస్తుండేవాడు. ఎంత అరిచి గీపెట్టినా అమ్మా నాన్నలు డబ్బు ఇచ్చే వాళ్ళు కాదు. రాజదారి మూసుకు పోవడంతో అడ్డదారిలో పయనించడం చిన్న వయసులోనే అలవడింది. ఇంట్లో డబ్బు కనపడితే మాయం చేసేవాడు. పెట్టె పగుల కొట్టీ, మారు తాళం చేతులతో పెట్టె తీసి డబ్బు దొంగిలించేవాడు.

కొడుకు విషయం కనిపెట్టి, తిట్టి, కొట్టి, చివరికి డబ్బు దొరక్కుండా చేయడంతో రామారావు ఇరుగు పొరుగు ఇళ్ళలోనూ, స్నేహితుల ఇళ్ళలోనూ దొంగతనాలు చేసేవాడు. అతనికి 'దొంగ రామారావు' అనే పేరు స్థిరపడిపోయింది.

అతనిని అమ్మా నాన్నలే దొంగగా తయారు చేసారు. వాళ్ళ డబ్బు రంధీ, పిసినారి బుద్ధీ కారణంగానే అతను దొంగగా మారాడు.

అమ్మ చేసి పెట్టే మనిషి కాకపోవటంతో ఇంట్లో తింటానికి లేదు. డబ్బు లేక బయటా తింటానికి లేదు. ఇక దొంగగా మారక తప్పని స్థితి!

ఒక రోజు శ్రావణి డబ్బాలో నించి కందిపప్పు తీసి పప్పుచారు చేసింది. రెండో రోజూ అదే కూర. మూడోరోజు అత్త అడగనే అడిగింది.

''అమ్మాయి శ్రావణీ.. నిన్నా మొన్నా పప్పుచారు కాసావు. మళ్ళీ ఇయ్యాల కూడా కాస్తావేమీ! ఎప్పుడో ఒక రోజు కాసుకుంటే సరిపోయిద్ది. పప్పు గింజలూ, చింతపండూ ఖర్చు కదూ! అసలు ఆ చారులో సయ్యాసారమూ ఏముండిద్ది నా బొంద! రేత్రి చేలో నించి గోంగూర తెచ్చా, అది వండు ఇయ్యాల'' అంది.

శ్రావణి ఏం మాట్లాడలేదు. తిండి దగ్గర అంత పిసినారితనంగా వుంటారని శ్రావణి వూహకి కూడా అందలేదు. అప్పటినించీ అత్త ఏ కూర చేయమని ఆజ్ఞ జారీ చేస్తే ఆ కూర చేయడం అలవాటు చేసుకుంది శ్రావణి.

ఒక వేళ ఆమె మరచిపోయినా ''ఏం కూర చేయమంటా అత్తా?'' అని శ్రావణి అడిగి, ఆమె చెప్పినట్లు చేస్తుంది.

వంట పని మొత్తం శ్రావణి బాధ్యతే! అత్త ఏ పనీ ముట్టుకోదు ఇంట్లో.

రామారావు ఏ పనీ చేయడు. ఉన్నదేదో తినడం, తిరగడం!

పెద్ద పండుగ ఏదో వస్తే, ఆ పండుగ రోజు అత్త పొలం మానుకుని, ఇంటి దగ్గర వుండి అరిసెలూ, కారప్పూసా చేసింది.

వాటిని డబ్బాలోల సర్ది ''ఏయ్యో... ఆ పప్పు డబ్బాలు బీరువాలో పెట్టు'' అని భర్తకి చెప్పింది.

ఆయన ఆ పిండి వంటల్ని బీరువాలో పెట్టి తాళం వేసాడు.

''విడిగా వుంటే అటు వచ్చి ఒకటీ, ఇటు వచ్చి ఒకటీ నోట్లో వేసుకుంటాం. తింటానే వుంటాం, తిన్నట్టు వుండదు. రెండు రోజుల్లోనే అయిపోతయ్యి! దాచి పెట్టుకుని రోజూ ఒకటీ రెండూ ఇస్తాడు.

రామారావు మొదటి రోజు రెండు తీసుకొచ్చి శ్రావణికి ఇచ్చాడు.

''నాకు వద్దు. నాకు పిండి వంటలు అసలు పడవు. అవి తినడం నాకు ఇష్టం వుండదు'' శ్రావణి తిరస్కరించింది.

''అదేందే... అరిసెలకేం... కమ్మగా తినక''

''నువ్వు తినులే''

''ఎట్టాగూ నేను తింటాగా! పాపం, మీకేమొ ఇంటిదగ్గర లేక ఎప్పుడూ చేసుకోరాయె!

ఇక్కడ హాయిగా చేసిపెడితే తినడానికేమి!''

''నాకు వద్దులే. నేను అసలు ఎప్పుడూ అరిసెలు తినలా! నాకు అయ్యి పడవు'' అంది శ్రావణి.

''సరే నీ ఖర్మ'' అంటూ అవి కూడ రామారావే తిన్నాడు.

పండుగ వస్తే శ్రావణి అమ్మ రెండు మూడు బిందెలు అరిసెలు చేస్తుంది. శ్రావణి నాన్న అయితే ఇరవై ముప్పై అరిసెలు తింటాడు రోజుకి. వాటి మెత్తదనమూ, తాజాదనమూ, ఘుమఘుమలు అంతరించి పోకముందే వాళ్ళింట్లో అవి అంతరించి పోతాయి. ఇక్కడ ఎండిపోయి, రొట్టె మాదిరిగా తయార్కై, ముగిగిపోయేంతవరకూ దాచిపెట్టుకుని మరీ తింటారు.


పిండి వంటలే కాదు, టిఫిన్లు కూడా ఎప్పుడూ చేసుకోరు. డబ్బు పిచ్చే! తినాలనే కోరిక వున్నా, తింటే డబ్బు అయిపోతుందనే బాధ.

రామారావు పరమ సోమరి. తల్లి దండ్రులు ఎంత కష్ట జీవులో ఇతను అంతకు నాలుగు రెట్లు వ్యతిరేకం. అంత సోమరీ, తిండిపోతు.

డబ్బు చేతికి దొరికితే బయటికి వెళ్ళి, జాతీయ రహదారి మీద వున్న ధాబాలో కడుపునిండా మెక్కి వస్తాడు. ధాబా కనీసం పదిమైళ్ళ దూరంలో వుంటుంది. తిండికోసం, బస్‌లో అంతదూరం వెళ్ళి అక్కడ తిని వస్తాడు.

తండ్రీ కొడుకులు వారానికి నాలుగు సార్లు అయినా బండబూతులు తిట్టుకుంటారు. కర్రలు తీసుకుని కొట్టుకునేంత వరకూ వెళ్తారు. డబ్బు దగ్గిరా, తిండి దగ్గరే వాళ్ళకి తగాదా.

ఊళ్ళో తాగుబోతు గుంపు ఒకటి వుంది. అంతా నూనుగు మీసాల యువకులే! బాగా డబ్బుతో బలిసిన రకం! రామారావు వాళ్ళ వెంట



తిరుగుతుంటాడు. వాళ్ళు సీసాలు తీసుకుర మ్మంటే తీసుకువస్తాడు. వాళ్ళకి అవసరమైన సేవలు అన్నీ చేస్తాడు. వాళ్ళు తాగిన తరువాత మిగిలిన సీసాలు ఇతనికి ఇస్తారు. ఇతనికి అదే మహా ప్రసాదం!

వాళ్ళ చుట్టూ తిరిగి, తాగి, రాత్రి ఏ రెండు గంటల జాముకో, మూడు గంటల జాముకో వచ్చి పడుకుంటాడు. తెల్లవారి తొమ్మిదీ, పది గంటల వరకూ మంచం దిగడు.

ఆ దుప్పట్లు కూడా ముక్కిపోయి, చెమట కంపుతో, చొంగల కంపుతో, సారాయి కంపుతో, మురికి కంపుతో కిలో మీటర్ దూరం వరకూ దుర్గంధం వెదజల్లుతూ వుంటాయి.

అత్తకి పని తప్ప, శుభ్రత కూడా వుండదు. దుప్పట్లు ఉతుకుతూ కూర్చుంటే రూపాయి ఆదాయం రాదు కదా! ఇంట్లో పని అయినా ఆదాయం రాని పని ఎందుకు చేయాలి? ఊళ్ళో చాలా మందికి బట్టలు ఉతకడానికి చాకళ్ళు వున్నారు. వీళ్ళకి మాత్రం వాళ్ళు రారు.

మొదట్లో శ్రావణి దుప్పట్లు ఉతకాలని ప్రయ త్నించింది కానీ సాధ్యం కాలేదు. చేస్తే ఆ ఇంట్లో బండెడు చాకిరీ వుంటుంది. చిన్నతనం నించీ పని చేసే అలవాటు శ్రావణికి తక్కువ. ఆ బండెడు పని చేయాలంటే శ్రావణికి సాధ్యమయ్యే పని కాదు.

ఉదయం పది గంటలవరకూ మంచం దిగ కుండా గురకలు పెడుతూ నిద్రపోయే భర్తని చూస్తే శ్రావణికి చాలా ఆశ్చర్యం! కోడి కూయక ముందే నిద్రలేచి పని చేసే అత్తమామలు, కొడు కుని నిద్ర లేపకుండా ఎందుకు వుంటారో ఆమెకి అంతు బట్టదు.

భర్తతో చనువు తక్కువ. పరిచయం తక్కువ. ఏదైనా అడిగితే అడ్డదిడ్డంగా మాట్లాడతాడు. అలాంటి మనిషితో శ్రావణికి మాట్లాడాలంటే బెరుకు, మనసు విప్పి మాట్లాడే స్థితి లేదు.

ఒక రోజు వెంగయ్య ఉదయం పది గంటలు దాటిన తరువాత కొడుకుని నిద్రలేపడానికి ప్రయ త్నించాడు.

''పడుకోనియ్యరాదూ... వాడు ఇప్పుడు లేచి చేసే పాటే ముంది? లేచిన కాణ్ణించీ గోల, రేత్రి పూట పెందలాడి పడుకుంటే పెందలకాడ లేస్తాడు. ఊళ్ళో పెత్తనాలు జాస్తాయె వీడికి!'' అని ఆమె ముద్దు మురిపెంగా విసుక్కుంటూనే కొడుకుని సమర్థించింది.

''గాలి ఎదవా... గాలి సావాసాలూ! అర్ధరేత్రి దాకా ఏం పెత్తనాలే? అంత రాసకార్యాలు ఏముంటాయి? వీడి ముకానికి ఒక పిల్లని తీసకొచ్చి ముడేస్తిమి! రేపు ఎట్ట బతుకుతాడే? యేళా పొళకి లేచి, పనీ పాటా నేర్చుకుంటే రేపు ఎట్టో వాడి బతుకు వాడు బతుకుతాడు. ఇప్పుడు పనిపాటలు నేర్చుకోకపోతే మనం పోయిన నతెల్లారి ఉండ పొలం పుట్రా అమ్మేసి అడక్క తిని పోతాడు''

''ఇంక చాల్లే వూరుకో! వాడికేం మారాజుగా బతుకుతాడు. సావాసదర్మాలతోటి గాడి తప్పాడు కానీ వాడిం లోటు? తెలివి మాల్నోడా ఏంది బతక లేక పోరాటానికి? బంగార మసుంటి అయ్యని పట్టుకుని నోటికి ఏ మాట వస్తే ఆ మాట అంటావు! '' అని ఆమె భర్తని చివాట్లేసి కొడుక్కి వత్తాసు పలి కింది.

ఇప్పుడే కాదు, ఎప్పుడూ కొడుకు మీద మాట పడనివ్వదు. ప్రతి విషయానికీ కొడుకుని సమర్థి స్తుంది.

పిల్లలు ఎవరైనా పుట్టుకతో నిర్మలంగానే వుంటారు. హృదయాలూ, మనస్సులూ స్వచ్ఛంగానే వుంటాయి. పుట్టుకతో వాళ్ళకి ఎలాంటి భావాలూ, అలవాట్లూ, లక్షణాలూ వుండ వు.

ఎదిగే క్రమంలో తల్లిదండ్రుల ప్రభావం, అన్న దమ్ములు వుంటే వాళ్ళ ప్రభావం, స్నేహితుల ప్రభావం, ఇరుగుపొరుగుల ప్రభావం, సమాజ ప్రభావం ఇవన్నీ వాళ్ళమీద పని చేస్తాయి.

పిల్లల్ని సక్రమంగా పెంచవలసిన బాధ్యతలో తల్లిదండ్రులదే కీలక భూమిక.

ఎవరైనా పిల్లలు చెడు మార్గం పడితే, దారి తప్పి వ్యవహరిస్తే అందుకు తల్లిదండ్రులు కూడా ఒక కారణంగా పరిగణించాలి.

రామారావు అన్ని రకాల వ్యసనాలు నేర్చు కుని, సోమరిగా, జులాయిగా తిరుగుతున్నాడంటే అందుకే తల్లి దండ్రులే కారణం. వాళ్ళకి పనీ, డబ్బూ తప్ప మరో విషయం పట్టదు.


వయసులో వున్న కొడుక్కి కనీస అవసరాలకి కూడా డబ్బు ఇవ్వలేదు. దాంతో అతను దొంగత నాలు నేర్చుకున్నాడు. పోనీ, కొడుకుని ఒక పని నలో కూడా పెట్టలేదు. భద్రతలు వప్పగించలేదు. ఆలనా పాలనా లేదు. పని లేని కొడుకు, యవ్వన ప్రాయంలో వున్నవాడు ఎక్కడ తిరిగి వస్తున్నాడా, ఏం చేస్తున్నాడా అనేది కూడా చూడలేదు. అతిగా రాబం! అతి ప్రేమ! అతి మమకారం!


కొడుకుతో ఆ తల్లిదండ్రులు ఆప్యాయంగా, అభిమానంగా గడిపిన క్షణాలు అతి తక్కువ. తండ్రి అయితే కొడుకుతో మాట్లాడటమే వుండదు. ఎప్పుడైనా మాట్లాడితే తిట్ల రూపంలోనే!

''బొచ్చెత్తుకుని పోతావురా గాల్నా కొడుకా! దున్న తిన్నట్లు కూసాని తింటంటే ఎందాక తెచ్చిపె ట్టేమి? నీ ఈడోళ్ళు కూలికి పోయి రోజుకి వంద సంపాయిచ్చక వస్తన్నారు. పని చేసుకోటానికి ఏం తెగులా?'' ఈ మాదిరి కొడుకుని తిట్టడవమే తప్ప అలా కాదు ఇలా అని కూర్చోపెట్టుకుని నైనంగా, మంచిగా, పద్ధతిగా, స్నేహంగా, వాత్సల్యంగా చెప్పిన సందర్భం ఆయన జీవితంలో లేదు.

''వాక్కోనీయిలే!'' అని మొదట్లో తలవంచు కుని వెళ్ళే కొడుకు వయసు పెరిగే కొద్దీ నెమ్మదిగా ఎదురు తిరగడం మొదలు పెట్టాడు.

''ఎడ్డెం'' అంటే ''తెడ్డెం'', ''తెడ్డెం'' అంటే '' ఎడ్డెం'', ''నువ్వెంత'' అంటే ''నువ్వెంత'', ''నీ దేంది'' అంటే ''నీదేంది'', ''నువ్వెవిడివి?'' అంటే నువ్వెవిడివీ?'' ఇదీ తండ్రీ కొడుకుల ధోరణి. కొడుకు మీద తండ్రికి వ్యతిరేఖ వైఖరి. అంతకంటే ఎక్కువ తండ్రి మీద కొడుక్కి వ్యతిరేక ధోరణి!



ఇద్దరి మధ్యా సఖ్యత, ఐక్యత లేక పోగా ఒక రంటే ఒకరికి ద్వేషం, శత్రుత్వం, కోపం, పగ! తండ్రికి ఏమీ తెలియదని కొడుకూ, కొడుకు పనికిమాలినవాడని తండ్రీ! ఇద్దరి మధ్యా పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి!

ఈ వాతావరణంలో శ్రావణి ఇమడలేకపోతోంది. ఇక్కడ వుండటం దుర్భరంగా అనిపిస్తోంది. సరైన తిండి వుండదు. విపరీతమైన పని. పోనీ, భర్త ఆదరించేవాడూ, మంచి వాడూ కాదు. భవిష్యత్ ఏమిటా అని ఆలోచిస్తూ అగమ్యగోచరంలో పడింది శ్రావణి.

పొలంలో పనులు ముమ్మరంగా వచ్చాయి. కూలీలు దొరకడం లేదు. ఎప్పుడూ రూపాయి వుండే కూలి రెట్టు పెరిగి రెండు రూపాయలైనా పసి పిల్ల దొరకడం లేదు.

వెంగయ్య, రాజేశ్వరిల పని దిక్కుతోచకుండా వుంది. ఇతరులకి అతి కష్టం మీద కూలీలు దొరకుతూ చిన్నగానో, పెద్దగానో పని సాగిపోతుండగా వీళ్ళకి ఒక్క కూలి మనిషి దొరకలేదు.

''ఒరేయ్... పొలంలో గత్తర పనులు వచ్చినయ్యిరా! పిల్లదొరకడంలా, నోటికాడికొచ్చిన పంట ఎక్కడి దక్కడ ఆగిపోయింది. రెండు రోజులు రారా! పోనీ, పొలం రాకపోతే మానే గనీ, గొడ్ల దగ్గిరకైనా రారా! మేం గొడ్లకాడ ఒకరం చెడాల్సి వస్తుంది. నువ్వు గొడ్లని కనిపెట్టుకుని వుంటే, మేం పొలంలో ఎట్టో తంటాలు పడతాం. గత్తరగా వున్న ఈ రెండు రోజులు రారా!'' అని నాన్న వెంగయ్య ఓ వైపూ, అమ్మ రాజేశ్వరి మరోవైపూ కొడుకుని బతిమాలారు. కొడుకు ససేమిరా పొలంలో అడుగు పెట్టే పనే లేదని తేల్చాడు.

''ఆ ముదనష్టపోడు మా మాట విని చావడు గానీ నువ్వయినా రామ్మా శ్రావణీ! నువ్వు గొడ్లకాడ వుండి వాటి ఎవారం చూస్తే, పొలంలో మా తంటాలు ఏయ్యో మేం పడతాం'' అంది రాజేశ్వరి.

శ్రావణికి గొడ్ల కాడికి వెళ్ళక తప్పింది కాదు. నాలుగు గొడ్లు. తనకి ఎప్పుడూ గొడ్ల దగ్గరికి వెళ్ళిన అలవాటు లేదు.

అవి ఒక చోట నిలిచేవి కావు. వీళ్ళకి బీళ్ళు లేవు. లోకుల చేలగట్లు వెంట మేపాలి. అవి చేలల్లో పడితే తిట్ల దండకం తప్పదు.

చాలా మంది రైతులు గొడ్లు విప్పకుండా కట్టి పడేసి మేపుకుంటారు. కట్టేసి మేపితే మేత ఖర్చు అవుతుందని వీళ్ళ బాధ!

గొడ్ల వెంట తిరిగి మొదటి రోజుకే శ్రావణికి కాళ్ళు చచ్చుబడినట్లు అనిపించింది.

రెండోరోజు భర్తని అడిగింది.

''ఆ బరిగొడ్లు నాకు అలివి అయ్యి చావడంలా! నాకు వాటిని తిప్పే అలవాటు లేదు. కాళ్ళు చూడు ఎట్ట వాచినయ్యో. ఇయ్యాల నువ్వు పో గొడ్ల కాడికి''

''ఏందీ? గొడ్ల దగ్గరికి నేను పోవాలా? నాకు పని చెప్పే దానివి అయ్యావా? మా అయ్య అమ్మ మాటే నేను వినను. ఇప్పుడే కాదు, ఇంకెప్పుడు నువ్వు నాకు ఏం చెప్పొద్దు! ఆడదాని మాట యిన మంటావంటే? ఇయ్యాల కూడా నువ్వు గొడ్లకాడికి పోతే అలవాటు అయిద్దిలే! అలవాటు లేదేందీ, పుట్టడంతోనే ఎవరూ నేర్చుకుని రాలా! గొడ్లు యిప్పితోలుకుపో'' తిట్టి, కోప్పడి బయటికి వెళ్ళాడు.

శ్రావణికి ఏడుపు వచ్చింది.

అలా నెమ్మదిగా గొడ్ల బాధ్యత శ్రావణి వంతు అయింది. భర్తే కాదు, గొడ్లు కూడా శ్రావణి పాలిట పడ్డాయి.

అత్తమామలకీ, భర్తకీ వండి పెట్టడం, వాళ్ళ గొడ్లు కాయడం, వాళ్ళ ఇంట తను చాకిరీ చేయడం!

భర్త తినడం, తిరగడం, తాగడం, ఊళ్ళో పెత్తనాలు చేయడం, తాగి తగాదాలు పెట్టుకుని జనం చేతఛీ కొట్టించుకోవడం!

ఒక అచ్చటా ముచ్చటా లేదు. ఒక సరదా, కాలక్షేపం లేదు. అభిమానమైన ఒక మాట లేదు. ఒక ప్రేమ పూర్వకమైన ఆదరం లేదు. కనీసం మంచి తిండి తినడానికి లేదు.

జీవితం యాంత్రికంగా, వేదనగా, బాధగా, భరించలేనిదిగా, దుర్భరంగా అనిపిస్తోంది శ్రావణికి.

ఏం చేయాలి?

ఒక సారి పుట్టింటికి వెళ్ళినప్పుడు అమ్మా నాన్నకి ఇక్కడి విషయం అంతా చెప్పింది.

''సంసార మన్నాక సవాలక్ష సమస్యలు వుంటాయి. ఏ కాపురంలోనైనా కలతలు లేకుండా వుంటాయా? మనుషులందరూ ఒక తీరుగా వుంటారా? రోజులు గడిచే కొద్దీ అన్నీ అయ్యే సర్దుకుంటయ్యిలే!'' అంటూ అమ్మ చెప్పి, అక్కడ వుండటానికి వప్పుకోకుండా తిరిగి పంపించింది.

పుట్టింటికి వెళ్ళినా ఉపయోగం లేదు. రేపైనా అంతే! అక్కడ తనకి స్థానం లేదు. కొద్ది రోజుల తరువాతైనా నచ్చ చెప్పి, నయానో భయానో మళ్ళీ అత్త వారింటికి పంపిస్తారు. వాళ్ళు 'పరువూ పరువూ' అని కలవరించే మనుషులు.

పుట్టింటికి వెళ్ళకూడదు.

అత్తమామలు పొలం, భర్త పెత్తనాలకీ వెళ్ళారు.

శ్రావణి బట్టలు సంచిలో సర్దుకుని స్టాండ్‌కి వచ్చి అక్కడ ఆగి వున్న బస్ ఎక్కింది.

ఎక్కడికి వెళ్ళాలి? ఏమో..

తరువాత విషయం తరువాత...

★



## గాయకునిగా నందమూరి రికార్డు

నందమూరి తారక రామారావు ఆర్.కె.బ్రదర్స్ పతాకంమీద తీసిన శ్రీకృష్ణ సత్యలో ఒక విశేషం వుంది. తన స్వంత సినిమాల్లోని పాటల్లో చిన్న చిన్న ముక్కల్లో ఘంటసాలతో గళం కలిపే నందమూరి ఆ చిత్రంలో కృష్ణ పాత్రకు ఏకంగా గీతోపదేశం తనే పాడారు, అదీ సంస్కృతంలో!!! అక్కడ అర్జునుడిగా నటించింది జయకృష్ణ. నందమూరి హీరోగా నటించిన నిండుసంసారం సినిమాలో పరిచయమయిన యువ నటుడు.

